# మోడల్ పేపర్ - 3

# ప్రథమ భాష తెలుగు పేపర్–2

సమయం: గం.2:45 ని మార్కులు: 40

పార్ట్ - **A & B**

పార్ట్ - **A**

I అవగాహన - ప్రతిస్పందన 12 మా

1 అ) ఈ క్రింది వాక్యాలను సంఘటన ఆధారంగా వరుసక్రమంలో రాయండి 4×1=4 మా

అ. హనుమంతుడు మహేంద్రగిరి పర్వతం మీద అడుగు పెట్టాడు

ఆ వారి భయం నన్ను వదలడంలేదు, నీ అభయం కావాలని ప్రార్థించాడు సుగ్రీవుడు

ఇ. మారీయని కంఠధ్వనిని రాముడిదిగా భావించి ఆందోళన చెందింది సీతాదేవి.

ఈ. విశ్వామిత్ర మహర్షి అనుమతితో ధనుస్సు మధ్యభాగాన్ని అవలీలగా పట్టుకున్నాడు శ్రీరాముడు.

ఆ) పద్యమును చదివి ప్రశ్నలకు జవాబులివ్వండి 4×1=4 మా

అనువుగాని చోట అధికులమనరాదు
కొంచమైన నదియు గొదువగాదు
కొండ యద్దమందు గొంచమై యుండదా!
విశ్వదాభిరామ వినుర వేమ

ప్రశ్నలు

2. ఎక్కడ అధికులమని అనకూడదు?
3. ఎక్కడెక్కడ ఒదిగి ఉండాలి?
4. కొండ అద్దములో ఎలా ఉంటుంది?
5. పై పద్యాన్ని రాసిన కవి ఎవరు?

ఇ) కిందిపేరా చదివి ప్రశ్నలకు జవాబుల్వ్వండి $4 \times 1/2 = 2$మా

విద్య వినయమును ఇచ్చును. వినయము వలన యోగ్యత/అర్హతను పొందవచ్చు. యోగ్యత/అర్హత వల్ల ధనమును పొందవచ్చు. సంపదవల్ల ధర్మము పొందుతాము. ధర్మము వలన సుఖాన్ని, ఆనందాన్ని పొందవచ్చు.

ప్రశ్నలు

6. విద్యవలన మనం ఏమి పొందుతాము?
7. అర్హత వల్ల దేన్ని పొందవచ్చు?

9. ధర్మం దేనినిస్తుంది?

10. పై పేరాకు 'శీర్షిక' పెట్టండి.

ఈ) కింది కరపత్రాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. $4 \times 1/2 = 2$మా

అమృత హృదయులారా! ఆదుకోండి.

అనాథలను ఆదుకోవడం మన కర్తవ్యం. మానవసేవే మాధవసేవ అన్నారు పెద్దలు. తోటి మనిషిని ఆదరించండి. పట్టెడన్నం పెట్టండి. సమాజానికి ఉపయోగపడే మాణిక్యాలను మట్టిలో కలిసిపోనీయకండి. ఇది మన బాధ్యత వాళ్ళు కూడా మన సోదరులే.

ఇట్లు

అనాథల పెద్ద అన్న

ప్రశ్నలు

10. ఏది మన కర్తవ్యం?

11. భగవంతునికి ఏమని పేరు?

12. 'పట్టెడన్న' పదం విడదీయండి

13. ఈ కరపత్రంలో సంబోధన ఏది?

**II వ్యక్తీకరణ – సృజనాత్మకత** 18 మా

ఉ. ఈ కింది ప్రశ్నలకు జవాబులు రాయండి. $2 \times 2 = 4$ మా

14. లక్ష్మణుని పాత్ర స్వభావాన్ని రాయండి.

15. 'రాముడు రాజైతే కౌసల్య రాజమాత అవుతుంది' అన్న మంధర మాటలను బట్టి నీవేమి గ్రహించావు?

ఊ కింది ప్రశ్నలలో ఒకదానికి సమాధానం రాయండి $1 \times 4 = 4$ మా

16. 'చెప్పుడు మాటలు చేటుకు కారణమని' రామాయణం ఆధారంగా ఎలా సమర్థిస్తావు.

(లేదా)

సీతాన్వేషణ వృత్తాంతం రాయండి.

ఋ ఏవేని రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి $2 \times 5 = 10$మా

17. చూడాకర్ణునికి, వీణాకర్ణునికి మధ్య జరిగిన అంశాన్ని సంభాషణ రూపంలో రాయండి?

లేదా

స్త్రీమూర్తులు ధన్య జీవులు, సాహస మూర్తులు అని తెలుపుతూ మిత్రునికి లేఖ రాయండి.

18. వ్యవసాయ ప్రాధాన్యతను వివరిస్తూ కరపత్రం తయారు చేయండి?

లేదా

మీకు తెలిసిన పది పొడుపు కథలు చెప్పండి.

## పార్ట్ – B

సమయం: 30 ని  మార్కులు: 10

**III** భాషాంశాలు (పద జాలం – వ్యారణాంశాలు)

క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించి వాటికెదురుగా ఇవ్వబడిన కుండలీకరణాలలో ఆ సమాధానపు అంకెను నమోదు చేయండి  20 × 1/2 = 10 మా

1. అనుసరించుటకు సమాయత్తం కావలెను – ఆధునిక వాక్యం గుర్తించండి ( )
    1. సమాయత్తము కావలెను అనుసరించుటకు
    2. అనుసరించడానికి సమాయత్తం కావాలి.
    3. అనుసరించుటకు సమాత్తంబు కావలె
    4. సమాయత్తము అనుసరించుటకు కావలెను.

2. అంతట చెట్లు పెంచవలె – ఆధునిక వాక్యం గుర్తించండి. ( )
    1. అంతటను చెట్లను పెంచవలె
    2. అన్నిచోట్ల ఎళ్ళవేళలా చెట్లను పెంచాలి
    3. అంతటా చెట్లను పెంచాలి
    4. పెంచాలి చెట్లను అంతటను

3. దేవి భిక్ష సమర్పించెను – దీనికి కర్మణి వాక్యం గుర్తించండి ( )
    1. దేవి వల్ల భిక్ష సమర్పించెను
    2. దేవికి భిక్ష సమర్పించెను
    3. దేవి వలన భిక్ష సమర్పించెను
    4. దేవిచే భిక్ష సమర్పించబడెను

4. బాలురిచే సెలవు దీసికొనిబడినది – దీనికి కర్తరి వాక్యం గుర్తించండి ( )
    1. బాలురు సెలవు తీసుకున్నారు
    2. సెలవు తీసుకొనబడినది బాలులచే
    3. సెలవుల కోసం బాలురు తీసుకున్నారు
    4. బాలురి వల్ల తీసుకొన్నారు సెలవు

5. 'నాకు అన్ని విషయాలు తెలుసు ' అని సాయి అన్నాడు – పరోక్ష కథనం ఏది. ( )
    1. తనకే అన్ని విషయాలు తెలుసులే అని సాయి అన్నాడు
    2. అతనికే అన్ని విషయాలు తెలుసాయిని సాయి అన్నాడు

3. తనకు అన్ని విషయాలు తెలుసునని సాయి అన్నాడు

4. అతనికి అన్ని విషయాలు తెలుసునని సాయి అన్నాడు

6. తనకు కోపం ఎక్కువని వ్యాసుడు పలికాడు – ప్రత్యక్ష కథనం ఏది ( )

1. అతనికి కోపం ఎక్కువని వ్యాసుడు పలికాడు
2. నాకు కోపం ఎక్కువని వ్యాసుడు అన్నాడు
3. వానికి కోపం ఎక్కువని వ్యాసుడన్నాడు
4. ''నాకు కోపం ఎక్కువ'' అని వ్యాసుడు పలికాడు

7. తండ్రి పక్షి మందలించింది – దీనికి వ్యతిరేకార్థక వాక్యం గుర్తించండి. ( )

1. తండ్రి పక్షి మందలించలేదు
2. తండ్రి పక్షి మందలించకూడదు
3. తండ్రి పక్షి మందలించిందా
4. తండ్రి పక్షి మందలించిందే

8. విందుకు వెళ్ళాము. విందు రుచిగా లేదు – దీనికి సంయుక్త వాక్యం ఏది? ( )

1. రుచిగా లేని విందుకెళ్ళాము 2. విందుకు వెళ్ళాము కాని రుచిగా లేదు
3. రుచిగా ఉన్న విందుకెళ్ళాము 4. విందుకు వెళ్ళాం రుచి లేదు

9. .. ( )

1. . 2. .
3. . 4. .

10. వానలు పడాలి. పంటలు పండాలి. సంశ్లిష్ట వాక్యాన్ని గుర్తించండి. ( )

1. వానలు పడితే పంటలు పండవు 2. వానలు పడి పంటలు పండాలి
3. వానలేవి, పంటలేవి 4. వానలు, పంటలు పడాలి, పండలి

11. కష్టపడితే పైకి ఎగురవచ్చు – గీతగీసిన పదం ఏ క్రియాపదం ( )

1. క్త్వార్థం 2. శత్రర్థకం 3. బేదర్థకం 4. అప్యర్థకం

12. నిండునూరేళ్ళు వర్థిల్లు – ఇది ఏ రకమైన వాక్యం ( )

1. అనుమత్యర్థకం 2. ప్రార్థనాద్యర్థకం 3. సామర్థ్యార్థకం 4. ఆశీర్వాద్యర్థకం

13. వ్యాసుడు నడుస్తూ కాశీ వెళ్ళాడు – గీత గీసిన పదం ఏ క్రియా పదం ( )

1. అప్యర్థకం 2. హేత్వర్థకం 3. చేదర్థకం 4. శత్రర్థకం

14. నీరు లేక పంటలు పండలేదు – ఏ రకమైన వాక్యం ( )

1. సందేహార్ధకం 2. విధ్యర్ధకం 3. హేత్వర్ధకం 4. నిషేధార్ధకం

ఈ కింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో తెలపండి.

15. అక్షర సత్యాలు
16. మిన్నందుకోవడం
17. ఉలుకూ పలుకూ లేక పోవడం

క్రింది పదాలనుపయోగించి సొంతవాక్యాలు రాయండి.

18. పొద్దస్తమానం
19. జవసత్త్వాలు
20. చెత్తాచెదారం